

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

25 బుధవారం నవంబర్ 2026 పేజీలు: 3

కార్తీక మాసం శివారాధనకు ఎంతో పవిత్రమైనది

ఛాయా సోమేశ్వరాలయంలో మేయర్ ప్రత్యేక పూజలు



నల్లగొండ, నవంబర్ 24 (సత్యనిష్ఠ): కార్తీక మాసం శివారాధనకు ఎంతో పవిత్రమైన మాస మని, కార్తీక పౌర్ణమి రోజున ఛాయా సోమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషం గా ఉందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని పానగల్ శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం మేయర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నా రు. వేద మంత్రోచ్చరణాల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మేయర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో పూజలు నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక చింతనతో పాటు మన సంస్కృతి, సంప్రదాయా లను భావితరాలకు అందించాలని కోరారు. నల్లగొండ పట్టణంలోని పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయం ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన దేవాలయమని అన్నారు. ఆలయ అభివృద్ధికి ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రూ. 20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో ఆలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కేసాని వేణుగో పాల్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం రాజు, మామిడి కార్తీక్, ఆలకుంట్ల నాగరాజు, ఆలయ చైర్మన్ కొడదల ఎల్లయ్య, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీనే

- **పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
- **సక్సెస్ స్టడీ సెంటర్‌లో నిరుద్యోగ యువతతో ముఖాముఖి.**
- **సమావేశంలో మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి**



కోదాడ – నవంబర్ 24 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణ పరిధి లోని సక్సెస్ స్టడీ సెంటర్‌ను ఈరోజు కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదువు కొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు తగిన న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో ప్రస్తావించడం కాకుండా, వారి తరఫున చట్ట సభల్లో నిరంతరం గొంతుకగా నిలిచి పోరాడే నాయకత్వం అవసరమని అన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించడం ద్వారా నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపించే అవకాశం కలుగు తుందని తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలోచించి, పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నల్గొండలో బాలికల ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం

జాతీయస్థాయిలో తెలంగాణకు గుర్తింపు తేవాలి



నల్లగొండ, నవంబర్ 24 (సత్యనిష్ఠ): నల్గొండ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ శిక్షణ శిబిరం నల్గొండలో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన బాలికా క్రీడాకారులకు 18 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అనంతపురంలో జరగనున్న జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించేలా క్రీడాకారు లను తీర్చిదిద్దడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, జిల్లా ఫుట్ బాల్ అసోసియే షన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్‌లు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, పట్టుదలతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ ప్రత్యేక చొరవతో క్రీడాకారులకు మైదానం, వసతి, భోజనం తదితర సౌకర్యాలు కల్పించడం అభినందనీయమ న్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసు కుని జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ బొజ్జ శంకర్ మాట్లాడుతూ శిక్షణ శిబిరం జరిగే 18 రోజుల పాటు క్రీడాకా రులకు అన్ని విధాలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. క్రీడల్లో గెలిచిన వారు గర్వపడకు ండా, ఓడిపోయిన వారిని తక్కువగా చూడకుండా క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన మున్సిపల్ సదుపా యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తా నని తెలిపారు. జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత పదేళ్లుగా నల్గొండ జిల్లాలో ఫుట్ బాల్ క్రీడాభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలను సైతం నల్గొండలో నిర్వహించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ జట్టుకు గత ఆరేళ్లుగా కోచ్ గా వ్యవహరిస్తున్న సంజయ్ ఈ శిక్షణ శిబిరంలో బాలికా క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, జట్టు సమన్వయం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిరంతర సాధనతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బొమ్మపాల గిరి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, దాసరి సాయి, రాఖీ, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓరుగంటి శ్రీనివాస్ యాదవ్, అశోక్ ముదిరాజ్, కోచ్ సంజయ్, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలికా క్రీడాకారులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని, తెలంగాణ జట్టు విజయంతో రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా అతిథులు ఆకాంక్షించారు.

ప్రాణ బిక్ష పెట్టండి దాతలను వేడుకుంటున్న ఉప్పలి కుటుంబం

- **పేద కుటుంబానికి పెద్ద కష్టం**
- **ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడి భార్య వేడుకోలు**



కోదాడ – నవంబర్ 24 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన పాపగంటి ఉప్పలి లివర్ ఇన్ఫెక్షన్ తో బాధ పడుతూ ఖమ్మం పట్టణం లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందు తున్నాడని వైద్యానికి 2 లక్షల పైగా ఖర్చు అవుతుందని డాక్టర్స్ చెప్పుతున్నారని రెక్కాఆడితే డొక్కాడని మా కుటుంబానికి పెద్ద దిక్కు అయిన నా భర్త వైద్యానికి దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి ఆర్థికంగా సహక రించాలని బాధితుడి భార్య స్వాతి వేడు కుంటుంటుంది. తోటి హామలీలు ఖమ్మం హాస్పిటల్ లో బాధితుడిని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రాణ భిక్ష పెట్టలని, తన భర్తకు వైద్య ఖర్చులకు సహాయం అందించాలని బాధితుడి కుటుంబం కోరుతుంది.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

వేకువజామున నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గరిడేపల్లి, నవంబర్ 24 (సత్యనిష్ఠ): కార్తీక పౌర్ణమి ప్రత్యేకదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్థానికంగా ఉన్న శివాలయాలలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన రోజుగా భావించే కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు దీపారాధనలు చేసి, దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. శివాలయాల్లో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల రాకతో ఆలయాల వద్ద పండుగ సందడి కనిపించింది. కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగాయి.

సేవాలాల్ మహారాజ్ ఆలయ శంకుస్థాపనకు 10 వేల మంది తరలిరావాలి

ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపు



దేవరకొండ, నవంబర్ 24 (సత్యనిష్ఠ): బంజారా సోదరుల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి ఆలయంతో పాటు విగ్రహ నిర్మాణానికి ఈ నెల 26వ తేదీ గురువారం నాగర్ కర్నూల్ జిల్లా శ్రీ ఆంజనేయ స్వామి కొలువైన పవిత్ర పుణ్య క్షేత్రం మద్దిమడుగులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అచంపేట నియోజకవర్గంలోని హజీపూర్ వద్ద నిర్వహించనున్న ముఖ్యమంత్రి గారి బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి 100 బస్సులతో పాటు సొంత వాహనాల్లోను సుమారు 10 వేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే కోరారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బంజారా సోదరులు, అభిమానులు సమన్వయంతో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కిలో జామకాయ ధర రూ.100 అయినా కొనుగోలుకు వెనుకాడని ప్రజలు

- **సీజనల్ పండుగా జామకాయకు పెరిగిన డిమాం డిమాండ్**



హుజూర్ నగర్, నవంబర్ 24 (సత్యనిష్ఠ): సీజనల్ పండ్లలో ప్రత్యేక స్థానం ఉన్న జామకాయకు ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. కిలో జామకాయ ధర రూ.100 పలుకుతున్నప్పటికీ ప్రజలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ధరలు అధికంగా ఉన్నా ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జామకాయలను కొనుగోలు చేస్తున్న తీరు కనిపిస్తోంది. జామకాయలో విటమిన్ సి, పీచు పదార్థాలు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉండటంతో ఆరోగ్యానికి మేలు చేస్తుందనే అవగాహన ప్రజల్లో పెరుగుతోంది. ముఖ్యంగా సీజనల్ పండ్లను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదనే భావనతో చిన్నారుల నుంచి పెద్దల వరకు జామకాయలను ఇష్టంగా కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ లో కిలో రూ.100 ధర పలుకుతున్నప్పటికీ కొనుగోలుదారుల ఆసక్తి తగ్గడం లేదు. పండ్ల ధరలు పెరిగినా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ జామకాయలను కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తానికి ధరలు పెరిగినా ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన, సీజనల్ పండ్లపై ప్రజల ఆసక్తి జామకాయలకు మార్కెట్‌లో ప్రత్యేక డిమాండ్ ను తీసుకొస్తోంది.

దేవపంగు ధనమూర్తి ఆధ్వర్యంలో 101 కొబ్బరి కాయల కార్యక్రమం విజయవంతం



కోదాడ-నవంబర్ 24 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణ పరిధిలో దేవపంగు ధనమూర్తి ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయల కార్యక్రమం విజయ వంతం చేయడం జరిగింది. కొమరబండ 11 వార్డు ఎస్సీ కాలనీ లో శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి 101 కొబ్బరి కాయల కార్యక్రమం ఘనంగా జరిపిన, ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,, కొమరబండ మత్స్య సహకార సంఘం చైర్మన్ దేవపంగు వెంకటి, మాజీ చైర్మన్ దేవపంగు చిన్న శంబయ, వైస్ ఛైర్మన్ దేవపంగు మత్తయ్య, గుంటుపల్లి ప్రసాద్ చౌదరి, గుండెపంగు వెంకన్న, దేవ పంగు వెంకన్న, డీలర్ ప్రసాద్, చింత సుందర్ రావు, చింత సుధా కర్, ముఠా మేస్త్రి దాసరి ఇందిరమ్మ, దాసరి దుర్గ, కస్తాల లక్ష్మి, పిడ మర్తి రత్తయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలో చైర్మన్ పేరు లేకపోవడం బాధాకరం

బీసీ మహిళ అని అగౌరవపరుస్తారా?- జాజుల లింగం గౌడ్



మిర్యాలగూడ, నవంబర్ 24 (సత్యనిష్ఠ): మిర్యాలగూడ పట్టణంలోని నల్గొండ రోడ్డులో గల వై జంక్షన్ వద్ద నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలో పట్టణ ప్రథమ పౌరురాలైన మున్సిపల్ చైర్మన్ పేరు లేకపోవడం అత్యంత బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కు పట్టణంలో ఎంతో గౌరవప్రదమైన స్థానం ఉంటుందని, అటువంటి పట్టణ ప్రథమ పౌరురాలిని విగ్రహావిష్కరణ వంటి ముఖ్యమైన కార్యక్రమ ఆహ్వాన పత్రికలో విస్మరించడం ఆమెను అగౌరవపరచడమేనని ఆయన అన్నారు. ఒక బీసీ మహిళ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నందుకే ఆమెకు తగిన గౌరవం ఇవ్వడం లేదా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. బీసీ మహిళకు లభించిన ప్రజాప్రతినిధి హోదాను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇప్పటికైనా కార్యక్రమ నిర్వాహకులు స్పందించి, మున్సిపల్ చైర్మన్ పేరు ఆహ్వాన పత్రికలో ఎందుకు చేర్చలేదో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. ఇలాంటి వివక్షాపూరిత ధోరణులను బీసీ సమాజం సహించబోదని హెచ్చరించారు.

కోదాడ మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు 87వ జన్మదినం



కోదాడ - నవంబర్ 24 (సత్యనిష్ఠ) కోదాడ మాజీ శాసన సభ్యులు వేరే పల్లి చందర్రావు 87వ జన్మదినం సందర్భంగా మంగళవారం నాడు అనంతగిరి మండల కేంద్రం లోని రామాలయ ప్రాంగణంలో చందర్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించిన కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, కామ్రేడ్ అంజయ్య, ఆలయ కమిటీ బాధ్యులు సైదులు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు కోదాడ శాసన సభ్యులుగా ఎన్నికై, స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజల మనిషి మేనేపల్లి చందర్రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్న అని అన్నారు.

కొత్తగా పింఛన్లు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు

- **అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించాలి**



కోదాడ - నవంబర్ 24 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొత్తగా పింఛన్లు పొందిన, వితంతువు లకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు జిల్లా బిజెపి ఓబీసీ కార్యదర్శి మేకల నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయడం స్వాగతించ దగిన విషయమని, మరింత మంది అర్హులైన పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని పెంచాలని, ఇంకా పింఛన్లు పొందని అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు కూడా వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నిస్తాయువతకు అండగా ఉంటా : రాకేష్ రెడ్డి



గరిడేపల్లి, నవంబర్ 24 (సత్యనిష్ఠ): నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ, వారి హక్కుల సాధన కోసం పోరాడుతానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుద్యోగ యువతను కలిసి వారి సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, నియామక ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువత తమ సమస్యలను ఎమ్మెల్సీ అభ్యర్థి దృష్టికి తీసుకెళ్లారు. నిరుద్యోగుల గొంతుకగా మండలిలో నిలబడి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరగాలంటే ప్రశ్నించే గొంతుకకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీహరి, వెంకటరమణ, రాంసైదులు, మన్సూర్ అలీ, ఆనంతు, కర్ణాకర్, రామ్ మధు రామ్, సంధ సైదిరెడ్డి, బచ్చలకురి నగేష్, ప్రసాద్, అంజి, నరహరి, శ్రవణ్, రామకృష్ణ, కార్తీక్, సాయి, పలువురు యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఘన విజయం

- **110 మంది విద్యార్థులు తదుపరి బెల్ట్‌కు ప్రమోట్**



నల్లగొండ, నవంబర్ 24 (సత్యనిష్ఠ): విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఘన విజయం సాధించింది. ఈ పరీక్షలో 110 మంది విద్యార్థులు తమ ప్రస్తుత బెల్ట్ నుండి తదుపరి బెల్ట్‌కు విజయవంతంగా ప్రమోట్ అయ్యారు. విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ, కృషిని పరీక్షకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ మాస్టర్ ఎ. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అసోసియేషన్ నుండి పరీక్షకులను పంపించి సహకరించారు. ఈ రోజు ముఖ్య పరీక్షకులుగా మాస్టర్ శ్రీహరి, మాస్టర్ వసీం వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడా అధికారి శ్రీ అక్బర్ అలీ, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎ. నవీన్ కుమార్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం.డి.జబ్బార్ హాజరై కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు. సీనియర్ క్రీడాకారులు మాస్టర్ నసీరుద్దీన్ మరియు సీనియర్ ఆటగాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి తల్లిదండ్రులకు, విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ మహమ్మద్ యూనుస్ కమాల్ తెలిపారు.

కునూరు గోపాల్‌కు గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళి

సర్పంచ్‌గా ఆయన సేవలు మరువలేనివి



రామన్నపేట, నవంబర్ 24 (సత్యనిష్ఠ): రామన్నపేట మండలం భోగరం గ్రామంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కునూరు లక్ష్మణ్ తండ్రి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ శ్రీ కునూరు గోపాల్ పార్థివ దేహానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు పూలమాల వేసి నివాళులర్పించారు. కునూరు గోపాల్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా, ఎంపీటీసీగా ఆయన అందించిన ప్రజా సేవలను స్మరించుకున్నారు. గోపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, జస్టిస్ కునూరు లక్ష్మణ్ కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కునూరు గోపాల్ అంత్యక్రియలకు బూర నర్సయ్య గౌడ్ హాజరు

కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి



రామన్నపేట, నవంబర్ 24 (సత్యనిష్ఠ): బోగారం గ్రామంలో జస్టిస్ లక్ష్మణ్ తండ్రి కునూరు గోపాల్ అంత్యక్రియలకు హాజరై, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ యాదాద్రి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కట్కూరి అశోక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకరికంటి మోగులయ్య, రామన్నపేట చిట్యాల మండల పట్టణ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, గుండాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.